నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శుక్రవారం
14 ఫిబ్రవరి
2025
పేజీలు 8

గుంటూరు
పల్నాడు



ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తే..

# చట్టపరమైన చర్యలు

## జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తే చట్టపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ అన్నారు. గురువారం నగరంలో ట్రాఫిక్ నియమాల అమలులో భాగంగా జిల్లా అదనపు ఎస్పీ( క్రైమ్ ) కె.సుప్రజా ఆధ్వర్యంలో నగరంలో ట్రాఫిక్ నియమాల అమలలో భాగంగా నాకాబంది కార్యక్రమం నిర్వహించారు. అరండల్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని, పట్టాభిపురం పోలీస్ స్టేషన్ల పరిధిలోని బీజేపీఎస్ కళాశాల, జై కేసీ కళాశాల, బిఎస్ఎన్ఎల్ కార్యాలయాల వద్ద నిర్వహించిన "నాకాబందీ" కార్యక్రమాల్లో జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో వాహనదారులు ఎవరైనా ట్రాఫిక్ నియమాలను పాటించకపోతే వారిపై చట్టపరంగా అపరాధ రుసుముతో పాటు కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. చట్టపరంగా మైనర్లు వాహనాలు నడపరాదని, పట్టుబడినట్లైతే వాహనాలు వారి తల్లిదండ్రులు జవాబుదారీతనం వహించవలసి ఉంటుందన్నారు. అదే విధంగా నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం, డ్రంక్ అండ్ డ్రైవ్, స్నేక్ డ్రైవ్, సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, పెద్ద శబ్దాలు కలిగిన సైలెన్సర్లతో వాహనాలు నడపడం వంటి ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేసి, అపరాధ రుసుము విధించడం జరుగుతుందన్నారు.అరండల్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో 106 వాహనాలు తనిఖీల్లో పట్టుబడగా వాటిలో 96(95 ద్విచక్ర వాహనాలు ం 01 ఆటో) వాహనాలకు రూ.3,12,400/- ల అపరాధ రుసుము విధించి, సరైన పత్రాలు లేని 09 ద్విచక్ర వాహనాలను, 01 మద్యం తాగి నడుపుతున్న ఆటోను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన తనిఖీలలో 145 ద్విచక్ర వాహనాలు పట్టుబడగా వాటిలో 129 వాహనాలు సుమారు రూ.1,35,565/- అపరాధ రుసుమును విధించి, సరైన పత్రాలు లేని, తాగి మిగతా 3వ పేజీలో



## ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ టోర్నమెంట్
# ఛాంపియన్ కర్నాటక జట్టు

**-విన్నర్స్, రన్నర్స్ జట్లకు బహుమతులు ప్రదానం చేసిన మాజీ పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ టోర్నమెంట్ ఛాంపియన్‌గా కర్ణాటక, రన్నర్‌గా కేరళ జట్లు నిలిచాయి. విజయవాడలోని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నేతృత్వంలో ఇండియన్ ఆడిట్స్ మరియు అకౌంట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10 నుండి 13 వరకు గడిచిన నాలుగు రోజులుగా మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి నవులూరు ఏసీఏ ఇంటర్నేషనల్ స్టేడియంలో కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రాష్ట్రాల జట్ల మధ్య క్రికెట్ పోటీలు పోటాపోటీగా జరిగాయి. టోర్నమెంట్ ఆద్యంతం అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన కర్ణాటక జట్టు అంతిమంగా ఛాంపియన్ గా నిలిచింది. కర్ణాటక టీం బౌలింగ్, బ్యాటింగ్, ఫీల్డింగ్ ఇలా అన్ని విభాగాల్లో రాణించి సమిష్టి కృషితో విజేతగా నిలిచింది. తొలుత బ్యాటింగ్ చేపట్టిన కర్ణాటక జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 190 పరుగులు చేసింది. కర్ణాటక బ్యాట్స్ మెన్ అర్జున్ హొయసాల 49 బంతుల్లో 10 ఫోర్లు, అయిదు సిక్స్ లతో 99 పరుగులు సాధించాడు. మరో బ్యాట్స్ మెన్ శరత్ బి.ఆర్ 12 బంతుల్లో 31 పరుగులు వేగంగా చేసి జట్టు స్కోర్ పెరిగేందుకు కృషి చేశారు. చివర్లో నికిన్ జోన్ వేగంగా ఆడే ప్రయత్నం చేసి చక్కని షాట్లతో ప్రేక్షకులను అలరించారు. కర్ణాటక జట్టు స్కోర్ 200కు పైగా చేరుతుందని అనుకున్నప్పటికీ వెంటవెంటనే వికెట్లు పడటంతో స్కోర్ బోర్డు చివర్లో నెమ్మదిగా కదిలింది. కేరళ బౌలర్లలో అంకిత్ మిశ్రా నాలుగు ఓవర్లు వేసి 30 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు పడగొట్టారు. ఎస్. మిథున్ నాలుగు ఓవర్లలో 35 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టారు. అనంతరం 191 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కేరళ టీం నిర్దేశిత 20 ఓవర్లలో 162 పరుగులు చేసి 10 వికెట్లు కోల్పోయింది. కేరళ బ్యాట్స్ మెన్ మణికృష్ణన్ 23 బంతుల్లో 42 పరుగులు చేయగా, శ్యామ్సన్ 20 బంతుల్లో 30 పరుగులు, ఎండీ షహబాజ్ హుస్సేన్ 19 బంతుల్లో 26 పరుగులు చేసి జట్టును మిగతా 3వ పేజీలో



ఎన్నికల నియమావళి ప్రకారం

# అభ్యర్థులు ప్రచారం చేయాలి

## అభ్యర్థులను కోరిన జిల్లా కలెక్టర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఉమ్మడి కృష్ణా -గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం శాసన మండలి ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల సంఘం నిర్దేశించిన ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం ప్రచార కార్యక్రమాలు, ఇతర పోలింగ్ ప్రక్రియలు నిర్వహించుకోవాలని ఉమ్మడి కృష్ణా -గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం శాసన మండలి ఎన్నికల రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ సూచించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఉమ్మడి కృష్ణా - గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం శాసనమండలి రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ ఉమ్మడి కృష్ణా - గుంటూరు పట్టబద్రుల నియోజకవర్గం శాసనమండలి ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి కృష్ణా - గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం శాసనమండలి ఎన్నికల రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా - గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం శాసనమండలి ఎన్నికలకు నామినేషన్ల ఉప సంహరణ ముగిసిన తరువాత 25 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలిపారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అభ్యర్థుల పేర్లు తెలుగు అక్షరమాల ప్రకారం బ్యాలెట్ పేపర్లో సీరియల్ నెంబరు కేటాయించి అమోదం కోసం ఎన్నికల సంఘానికి పంపించటం జరిగిందన్నారు. శాసన మండలి ఎన్నికల ఎలక్ట్రోరల్ జాబితా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఉచితంగా ఇవ్వటం జరుగుతుందని, రిజిస్టర్ పార్టీ, ఇండిపెండెంట్ అభ్యర్థులకు ప్రింట్ కాపీ కావాలంటే పేజీకి రూ.1 చెల్లించాలని, సాఫ్ట్ కాపీ సీడీలో కావాలంటే రూ.100 చెల్లించి తీసుకోవచ్చు అన్నారు. ఓటర్ల కు బూత్ లెవల్ అధికారులతో పోలింగ్ బూత్ మిగతా 3వ పేజీలో

## విద్యుత్ రీడర్లకు జీతాలు చెల్లించాలి



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** విద్యుత్ రీడర్లకు మూడు నెలల నుంచి జీతాలు లేవని గురువారం ఎస్పీకి ఫిర్యాదుచేశారు. గుంటూరు టౌన్ లో మూడు నెలల నుండి విద్యుత్ బిల్లులు తీసే రీడర్లకు జీతాలు లేకపోవడంతో వారి కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మూర్తి విచారించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఈ తంతు జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రిడర్లకు జీతాలు ఇచ్చి సకాలంలో ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో రీడర్లు పాల్గొన్నారు.

## కోదండరామ స్వామి దేవాలయం 9వ వార్షికోత్సవం



**నూజెండ్ల మేజర్ న్యూస్ :** మండలంలోని అయినవోలు గ్రామంలోని శ్రీ కోదండరామ స్వామి దేవాలయం 9వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం కళ్యాణోత్సవం, రామహెూము నిర్వహించారు. సహస్ర దీపాలంకరణ సేవ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బుల్లయ్య నాయుడు కోటేశ్వరమ్మ దంపతులు ప్రధాన ఆలయ అర్చకులు ఎం సుధీర్, రామకృష్ణాచార్యులు గ్రామస్తులు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు గ్రామోత్సవం కనుల పండుగ జరిగింది.

## పెద్దవరం పాఠశాలలో సరోజినీ నాయుడు జయంతి



**నూజెండ్ల మేజర్ న్యూస్ :** మండలంలోని పెద్దవరం గ్రామ పాఠశాలలో భారత కోకిలగా పేరుగాంచిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, రచయిత సరోజినీ నాయుడు జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు తెలియజేశారు. విద్యార్థినులు సరోజినీ నాయుడు వేషధారణలో ప్రసంగించారు. పాఠశాల హెచ్ఎం ఘంటా నాగేశ్వరరావు మాట్లాడుతూ... సరోజినీ నాయుడు ధైర్య సాహసాలు కలిగిన మహిళని, ఆమెను నైటింగేల్ ఆఫ్ ఇండియా అని పిలుస్తారని, ఆమె జయంతిని భారతదేశంలో జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుం టామని విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాలలోని విద్యార్థినులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులందరూ చిన్ననాటి నుంచే అమ్మను, సోదరిని, మహిళలు అందరినీ గౌరవించడం నేర్చుకోవాలని తెలియజేశారు.

## గాయపడిన కార్యకర్తను పరామర్శించిన దొంతిరెడ్డి వేమారెడ్డి



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన పెదవడ్లపూడికి చెందిన వైసీపీ కార్యకర్త పిడుగు రాహుల్ ను ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త దొంతి రెడ్డి వేమారెడ్డి పరామర్శించారు. గత వారం రోజుల క్రితం పెదవడ్లపూడిలో బైక్ అదుపు తప్పి వైసీపీ కార్యకర్త రాహుల్ కు గాయాలు అయ్యాయి. ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి గురువారం పెదవడ్లపూడిలోని రాహుల్ ఇంటికి వెళ్లి పరామర్శించి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. పార్టీ అండగా ఉంటుందని, అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ రూరల్ అధ్యక్షుడు నాలి వెంకటకృష్ణ, నాయకులు దాసు, ఆగస్టీన్, ఎస్.కె బాజీ, దుర్గ, యనమల శివయ్య, నూతలపాటి వంశీ, గుర్రం భరత్, నూరిల్ల, సద్దాం, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రణాళికతోసాగుదాం : ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు,మేజర్ న్యూస్ :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో పట్టభద్రుల ఎన్నికలకు ప్రణాళికతో ముందుకు వెళదామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పార్టీ నేతలను కోరారు. గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో పరిశీలకులు సింహాద్రి కనకాచారి, కోవెలమూడి రవీంద్రలతో కలిసి కార్పొరేటర్లు, క్లస్టర్, డివిజన్ అధ్యక్షులతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్సి ఓట్లు అత్యధికముగా ఉన్నాయని, వారందరినీ డోర్ టూ డోర్ కలిసి ప్రచారం చేయటంతో పాటు, ఓటు ఎలా వేయాలన్న దాని మీద అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలోని మంచి పాలనకు తోడ్పాటునందించాలని కోరుతూ ఓట్లు అభ్యర్థించాలని సూచించారు. గత ప్రభుత్వం దెబ్బకు రాష్ట్రంలో నిరుద్యోగుల సంఖ్య పెరిగిపోయిందని, దీనిని అధిగమించి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్ళే సత్తా ఎన్డీయే కూటమికి ఉందని, శాసనసభకు అత్యధిక సీట్లు గెలిపించిన మాదిరిగానే, శాసనమండలి అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని రాజేష్, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, ఈరంటి వర ప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరరావు, ఆడక పద్మావతి, శ్రీవల్లి, మానం శ్రీనివాస్,సుఖవాసి శ్రీనివాస్ రావు, కసుకుర్తి హనుమంతరావు, రావిపాటి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**స్వయం ప్రకటిత ప్రతిపక్ష నాయకుడు జగన్ రెడ్డి**

ఈ రాష్ట్రంలో స్వయం ప్రకటిత ప్రతిపక్ష నాయకుడు నిన్న “మున్సిపల్ కార్పోరేషన్ లో మేయర్ పై అవిశ్వాసం పెట్టబోతున్నారని ఇది ప్రజాస్వామ్యమా అంటూ మాట్లాడుతున్న జగన్ రెడ్డి గత స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలా గెలిచాడో అందరికి తెలుసునని, నిన్నగాక మొన్న జరిగిన స్టాండింగ్ కమిటి ఎన్నికల్లో అన్ని సీట్లను క్లీన్ స్వీప్ చేసామని, మీ నాయకత్వం మీద నమ్మకం లేకనే వైసిపి కార్పొరేటర్లు ఎన్డీయే కూటమి నేతలకు జై కొట్టారని, రోజురోజుకి వైసిపి నిర్వీర్యం అయిపోతున్నదని, మీ నేతలు అందరూ పార్టీని వీడిపోతున్నారని, జగన్ రెడ్డి ఎన్ని సమావేశాలు పెట్టిన కూడా జగన్ ను వారి పార్టీ నేతలు విశ్వసించరని, బాధ్యత గల ఎమ్మెల్యే గా అసెంబ్లీకి వచ్చి, ప్రజా సమస్యల పై పోరాడితే బాగుంటుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హితవు పలికారు.

# మహిళా శక్తికి ప్రతిరూపం ఎమ్మెల్యే గళ్ళా మాధవి

### జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి



**గుంటూరు మేజర్ న్యూస్ :** రాజకీయ రంగంలో అడుగుపెట్టిన అనతికాలంలోనే ప్రజా నాయకురాలిగా మన్ననలు పొందుతున్న పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి గళ్ళా మాధవి మహిళా శక్తికి ప్రతిరూపంగా నిలిచారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. స్వాతంత్ర సమరయోధురాలు, మహిళల హక్కులకై పోరాడిన భారతదేశ తొలి మహిళా గవర్నర్ సరోజినీ నాయుడు 146 వ జయంతి మరియు జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం శ్రీనివాసరావుతోటలో గళ్ళా మాధవిని అయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకీ పెరిగిపోతున్న పోటీ ప్రపంచంలో పురుషులతో పాటూ మహిళలూ అన్ని రంగాల్లో రాణిస్తుండటం శుభపరిణామమన్నారు. అసాధారణ ప్రతిభతో స్ఫూర్తిదాయకంగా నిలిచిన మహిళలను సత్కరించి ప్రోత్సహించటం సమాజంలోని ప్రతీ ఒక్కరి బాధ్యతన్నారు. ఆడ , మగ అన్న భేదం లేకుండా అందరూ సమానమేనన్న భావన అందరిలో రావాలని అభిలాషించారు. మహిళల హక్కుల సాధన , సాధికారత కోసం పోరాడిన సరోజినీ నాయుడు స్ఫూర్తితో మహిళలు తమ తమ రంగాల్లో రాణించాలని ఆళ్ళ హరి కోరారు. కార్యక్రమంలో రెల్లి రాష్ట్ర నేత సోమి ఉదయ్ కుమార్ , జనసేన నగర ఉపాధ్యక్షురాలు కటకంశెట్టి విజయలక్ష్మి , నగర కార్యదర్శి మెహబూబ్ బాషా , సాయి తదితరులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడిపితే రూ.వెయ్యి జరిమానా

### మంగళగిరి పట్టణ ఎస్ఐ రవీంద్ర నాయక్



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** సెల్ ఫోన్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపితే రూ.వెయ్యి జరిమానా విధిస్తున్నట్లు మంగళగిరి పట్టణ ఎస్సై రవీంద్ర నాయక్ తెలిపారు. గురువారం సాయంత్రం పాత బస్టాండ్ వద్ద స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతున్న వారికి ఆయన జరిమానా విధించారు. త్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా వాహనం నడుపుతూ పట్టుబడిన సుమారు 16 మందికి రూ. 8,825 జరిమానా విధించినట్లు తెలిపారు. రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలని సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, వాహనం నడిపే వారికి రూ.వెయ్యి జరిమానా విధించినట్లు చెప్పారు. తొలిసారి జరిమానా విధిస్తామని మరోసారి పట్టుబడితే కేసు నమోదు చేస్తామని ఎస్ఐ రవీంద్రనాయక్ హెచ్చరించారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు పోషక్ భీ.. పడాయి భీ శిక్షణ కార్యక్రమం



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు లోని సూర్యదేవరన నరసయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూడు రోజులపాటు జరిగే పోషణ బీ, పడాయి బీ శిక్షణ కార్యక్రమం గురువారం ఈ కార్యక్రమానికి చేబ్రోలు సెక్టార్ సూపర్వైజర్ పద్మజ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పోషణ అభి భాగంగా. పొన్నూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో సమగ్ర శిశు అభివృద్ధి సేవ పథకం ప్రాజెక్టు ఆధ్వర్యంలో మూడురోజుల పాటు. శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న సూపర్వైజర్ పద్మజ 0–6 సంవత్సరాల పిల్లలకు ఎలాంటి పోషక పదార్థాలు అందజేయాలో వివరించారు. అంగన్వాడికి వచ్చే చిన్న పిల్లలకు బ్రెయిన్ డెవలప్మెంట్, మానసిక ఉల్లాసం ఎలా కలగాలో, ఏ పోషక పదార్థాలను చిన్న పిల్లలకు ఆరోగ్యంగా ఉండటానికి ఇవ్వాలో ఆమె చక్కగా వివరించారు. అన్ని పోషక విలువలు ఉండే పదార్థాలను అంగన్వాడీ కార్యకర్తలు చిన్నారులకు అందజేయాలని సూచించారు. చిన్నారుల్లో వచ్చే మానసిక అభివృద్ధి, శారీరక అభివృద్ధి గురించి కూడా వివరించారు. ఈ శిక్షణ తరగతుల్లో అంగన్వాడీ కార్యకర్తలకు ప్రతిభా పరీక్షను మొబైల్ ద్వారా నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు మూడు రోజులపాటు ఈ శిక్షణ తరగతులు జరుగుతాయని సూపర్వైజర్ పద్మజా తెలిపారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు సెక్టార్ పరిధిలోని అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

# బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలి

## ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** త్వరలో జరుగబోవు శాసనసభ బడ్జెట్ సమావేశాలలో, జనాభాలో 52 శాతంగా ఉన్న వెనుకబడిన తరగతులైన బీసీల సంక్షేమం-అభివృద్ధికి తగు ప్రాధాన్యత నిచ్చేలా చర్చించి,బడ్జెట్ రూపకల్పన జరపాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రస్థాయిలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఉన్నప్పటికీ, గత ప్రభుత్వం బీసీల సంక్షేమం కోసం బడ్జెట్లో కేటాయించిన నిధులను, తమ విధానపర మానస పుత్రికైన నవరత్నాలకు మళ్లించడంతో బీసీల అభివృద్ధికి గండి పడిందన్నారు. ఆ గండి పూడ్చడానికి బీసీల పక్షపాతి తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మాత్రం అలాంటి తప్పులు పునరావృతం కానీయకుండా,బీసీల సంక్షేమ అభివృద్ధి కోసం సంబంధిత మంత్రిత్వ శాఖ ద్వారా, బీసీ సబ్ ప్లాన్ కు చట్టబద్ధత కల్పించి,ఆ మేరకు కేటాయించిన నిధులన్నింటినీ సక్రమంగా ఏడాదిలోపే ఖర్చు అయ్యేలా, సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకోవాలని



కేసన విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర అభివృద్ధిలో, సేవలు-వస్తు ఉత్పత్తి రంగంలో బీసీలు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు.అత్యధిక జనాభాగా ఉన్న బీసీల తలసరి ఆదాయం పెంచేలా, బడ్జెట్లో ఆర్థిక విధానాలు రూపొందించాలన్నారు.బలహీన వర్గాల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. గొప్ప దార్శనికత గల సీఎం చంద్రబాబు గతంలో విజన్ 2020 వలెనే, నేటి స్వర్ణాంధ్ర విజన్ 2047లు విజయవంతం కావాలంటే,ఇప్పటినుండే పేదరిక నిర్మూలనకు,బలహీన వర్గాల అభ్యున్నతికి వారి వారి జనాభా దామాషాలో,బడ్జెట్లో తగినన్ని నిధులు కేటాయించాలన్నారు. వివిధ బీసీ కులాల కార్పొరేషన్ లకు, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ కు కూడా బీసీ మంత్రిత్వ శాఖ ద్వారా కేటాయించిన నిధుల ద్వారానే పంపిణీ జరగాలన్నారు.అన్ని స్థాయిలలో బీసీల సంక్షేమ- అభివృద్ధికి సంబంధించిన ఆర్థిక కార్యకలాపాలు సక్రమంగా జరిగేలా ఓ నోడల్ ఏజెన్సీ చూసుకునేలా ఏర్పాట్లు ఉండాలన్నారు. ప్రభుత్వం అమలు చేసే సార్వజనీన పథకాలకు ఎట్టి పరిస్థితులలోనూ,బీసీల అభివృద్ధి కోసం సంబంధిత మంత్రిత్వ శాఖ ద్వారా విడుదలయ్యే నిధులు గత ప్రభుత్వంలో వలె దారి మళ్లకుండా, సక్రమంగా 100 శాతం నిధులు సద్వినియోగమయ్యేలా చూడాలని, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించబోతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా శంకరరావు కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

వాహనాలను నడుపుతున్న 16 వాహనాలను సీజ్ చేసామని పేర్కొన్నారు. అలాగే మొదటి సారి పట్టుబడిన వాహనానికి వేసిన అపరాధ రుసుము చెల్లించకపోతే రెండవ సారి పట్టుబడితే ఆ వాహనాన్ని సీజ్ చేస్తామన్నారు. డ్రోన్ కెమెరాలతో నగరంలోని పలు ప్రాంతాల్లో పోలీస్ వారి నిఘా ఉంటుందని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగినా, రాష్ డ్రైవింగ్ చేసినా, తోటి వాహనదారులకు ఇబ్బంది కలిగే విధంగా వాహనాలు నడిపినా వారిపై నిఘా ఉంచి, చట్ట ప్రకారం వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ పాటు జిల్లా అదనపు ఎస్పీ(క్రైమ్స్) కె సుప్రజా ,ఈస్ట్ డీఎస్పీ అజీజ్ , వెస్ట్ డీఎస్పీ అరవింద్ , అరండల్ పేట సీఐ వీరస్వామి,పట్టాభిపురం సిఐ వీరేంద్రబాబు,, వెస్ట్ ట్రాఫిక్ సిఐ సింగయ్య ,పలువురు ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.



# ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ టోర్నమెంట్ ఛాంపియన్ కర్నాటక జట్టు





(మొదటిపేజీ తరువాయి)

గెలిపించే ప్రయత్నం చేశారు. కానీ కర్ణాటక బౌలర్ ఆదిత్య నాలుగు ఓవర్లలో కేవలం 18 పరుగులే ఇచ్చి కీలకమైన మూడు వికెట్లు పడగొట్టారు. నికిన్ బోస్ అటు బ్యాటింగ్ లోనూ రాణించడమే గాకుండా బౌలింగ్ లోనూ నాలుగు ఓవర్లు వేసి 37 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు పడగొట్టారు. మరొక బౌలర్ జై మూడు ఓవర్లు వేసి 21 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టి కర్ణాటక జట్టు ఛాంపియన్ గా నిలవడంతో తమదైన పాత్ర పోషించారు. కాగా టోర్నమెంట్ లో తొమ్మిది వికెట్లు సాధించి బెస్ట్ బౌలర్ గా కేరళకు చెందిన అంకిత్ మిశ్రా నిలవగా తమిళనాడు కు చెందిన వేదాంత్ భరద్వాజ్ బెస్ట్ బ్యాట్స్ మెన్ గా నిలిచారు. బెస్ట్ ప్లేయర్గా కర్ణాటక కెప్టెన్ జె.సుచిత్ నిలిచారు.

**విజేతలకు మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు చేతుల మీదుగా బహుమతుల ప్రదానం**


కర్నాటక, కేరళ జట్ల మధ్య జరిగిన ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ టోర్నమెంట్-2025 ఫైనల్ మ్యాచ్, ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు టోర్నమెంట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను అభినందించి టోర్నమెంట్ విజేతగా నిలిచిన కర్ణాటక జట్టుకు ఛాంపియన్ ట్రోఫీని అందజేసారు. ఈ సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనటం మంచి పరిణామమన్నారు. విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్. రమేష్ శ్రీకొండ మాట్లాడుతూ కర్ణాటక, కేరళ ఏజీ జట్లు ప్రొఫెషనల్స్ కు తీసిపోని విధంగా క్రికెట్ ను బాగా ఆడారన్నారు. ఇండియన్ ఆడిట్స్ మరియు అకౌంట్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు క్రికెట్ లో తమ నైపుణ్యాలను బాగా ప్రదర్శించారన్నారు. గెలుపోటములు చాలా సున్నితంగా ఉంటుందని, దానిని చాలా స్ఫూర్తివంతంగా తీసుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్) శరత్ చతుర్వేది మాట్లాడుతూ ఏజీ ఆఫీస్ లో పనిచేసే అధికారులు క్రికెట్ ఆడటం ఆనందంగా ఉందని అందుకు వారిని అభినందిస్తున్నానన్నారు. ఫైనల్ మ్యాచ్ ను అందరూ బాగా ఎంజాయ్ చేశామన్నారు. కర్ణాటక జట్టు చేసిన స్కోర్ ను కేరళ జట్టు ఛేజ్ చేసేందుకు బాగా కష్టపడ్డారని కానీ మిడ్ లెవెల్ టీమ్ బాగా రాణించలేదన్నారు. అయినా కేరళ జట్టు క్రీడా స్ఫూర్తి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అకౌంటెంట్ జనరల్ (ఏ అండ్ ఈ) శాంతి ప్రియ, సీనియర్ డీఏజీ లు కె.భాస్కర్, కిషోర్ రెడ్డి, డీఏజీలు రాకేష్ నాయక్, ఎన్.నిఖిల, లలిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి ప్రకారం అభ్యర్థులు ప్రచారం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

వివరాలు తెలియచేస్తు స్లిప్ లు పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. అభ్యర్థులు కూడ ఓటర్లను మార్గదర్శకం చేస్తూ స్లిప్ లు పంపిణీ చేసుకోవచ్చుని, వైట్ పేపర్ పై పార్టీ గుర్తులు, రంగులు, లేకుండా కేవలం ఓటరు పేరు, పోలింగ్ బూత్, సీరియల్ నెంబరు తో మాత్రమే ఓటరు స్లిప్ లు పంపిణీ చేయాలన్నారు. ప్రచార కార్యక్రమాలకు కరపత్రాలు, వీడియో సందేశాల్లో ఉన్న కంటెంట్ కు ముందుగా ఎంసీఎంసీ నుంచి అనుమతి తీసుకోవాలన్నారు. సోషల్ మీడియాల్లో, ఇతర ప్రచార కార్యక్రమాలకు, ర్యాలీలు, సభలకు అనుమతులు సంబంధిత జిల్లాలోని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి నుంచి తీసుకోవాలన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రచార కార్యక్రమాలకు రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం నుంచి తీసుకోవాలన్నారు. అభ్యర్థులు డమ్మీ బ్యాలెట్ పేపర్ లో వారి సీరియల్ నెంబరు మాత్రమే ప్రింట్ చేసుకోని ప్రచారం చేసుకోవాలని, ఇతర అభ్యర్థుల పేర్లు ప్రచురించరాదన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటు ఫెసిలిటేషన్ సెంటర్లలో కాకుండా పాత విధానంలో ఉద్యోగులు 12 ఫారం ద్వార దరఖాస్తులు రిటర్నింగ్ అధికారికి పోస్ట్ లో అందిస్తే వారికి బ్యాలెట్ పేపర్ పోస్ట్ ద్వారా అందించటం జరుగుతుందన్నారు. ఓటు వేసిన బ్యాలెట్ పేపర్లు మార్చి 3వ తేది నాటికి రిటర్నింగ్ అధికారి కార్యాలయంకు చేరే విధంగా పోస్ట్ చేయాల్సి ఉంటుందన్నారు. రిటర్నింగ్ అధికారికి ప్రతి రోజు అందే పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వివరాలను అభ్యర్థులకు తెలియచేయటం జరుగుతుందన్నారు. అభ్యర్థులు పోలింగ్ తేదికి 48 గంటలు ముందు అంటే ఫిబ్రవరి 25 సాయంత్రం 04.00 గంటలకు ప్రచార కార్యక్రమాలను నిలిపివేయాలన్నారు. ఉమ్మడి కృష్ణా %-% గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలో 483 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ప్రతి పోలింగ్ కేంద్రానికి అభ్యర్థులు పోలింగ్ ఏజెంట్ ను నియమించుకోవచ్చన్నారు. పోలింగ్ 27వ తేది ఉదయం 8.00 గంటలకు ప్రారంభం అవుతుందని, పోలింగ్ ఏజెంట్లు పోలింగ్ కు గంట ముందు ఉదయం 7.00 గంటలకు రావల్సి ఉంటుందన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రానికి 200 మీటర్లు దాటిన తరువాత అభ్యర్థులు ఓటర్లను మార్గదర్శకం చేయటానికి కేంద్రం ఏర్పాటు చేసుకోవచ్చని, ఓటర్లను ప్రలోభ పెట్టేలా వాహనాల్లో తరలించటం, ప్రచారం చేయరాదన్నారు. పోలింగ్ రోజు, కౌంటింగ్ రోజు మద్యం అమ్మకాలు నిలిపివేస్తు డ్రై డే గా ప్రకటించటం జరుగుతుందన్నారు. ఓటు నమోదు చేసే విధానంపై ఓటర్లుకు స్వీప్ కార్యక్రమం ద్వారా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు. అభ్యర్థులకు ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల పై హ్యాండ్ బుక్ అందించటం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి కి విరుద్ధంగా అభ్యర్థులు ప్రవర్తించితే కేసులు నమోదు చేయటం జరుగుతుందన్నారు. సమావేశంలో పోటీలో ఉన్న అభ్యర్థులు తెలిపిన పలు అంశాలపై జిల్లా కలెక్టర్ వివరాలను తెలిపారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఖాజా వలి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ కుమారి, ఉమ్మడి కృష్ణా - గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం శాసన మండలి ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి ప్రతినిధులు పాల్గొన్నారు.

## రీసర్వే ప్రారంభం - దుర్గి తహశీల్దార్



**దుర్గి , మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, దుర్గి గ్రామంలో రీసర్వే పనులను వేగవంతం జరుగుతున్నాయని మండల తహసీల్దార్ ఫణీంద్ర కుమార్ తెలిపారు. ఈ క్రమంలో పట్టా భూముల సర్వేకు అందించిన నోటీసు ప్రకారం రీసర్వే చేసి భూములు కొలతలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి రైతు వారికి సంబంధించిన భూములను కొలతల సమయంలో హాజరై వారి గట్లుల వద్ద గొడవలు, విస్తీర్ణం మార్పుల సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని సూచించారు.

## వల్లభనేని వంశీ అరెస్ట్ హర్షణీయం

### ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ వెల్లడి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



చేసిన తప్పులకు శిక్ష ఖాయం కాబట్టే మొన్నటి ఎన్నికల కౌంటింగ్ అప్పుడు మొదటి రౌండ్ ఫలితంతోనే వంశీ దేశం వదిలి పారిపోయాడని. ఏపీ టెక్నాలజీ సర్వీస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ గురువారం రాత్రి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి లాంటి భువనేశ్వరి గురించి నీచంగా మాట్లాడటమే కాకుండా రాజకీయ జన్మనిచ్చిన పార్టీ ఆఫీస్ మీద దాడి చేయటం దుర్మార్గమని విమర్శించారు...ఆ కేసులో ఫిర్యాదు చేసిన పేద వ్యక్తిని కిడ్నాప్ చేసి, ప్రాణాలు తీస్తానని భయపెట్టి కేసు విత్ డ్రా చెయ్యమనటం. సిగ్గుచేటని అభివర్ణించారు. అరెస్టు తర్వాత రకరకాల నాటకాలకు తెరలేపాడు. అడ్డూఅదుపు లేకుండా వల్లభనేని వంశీ చేసిన పాపాలు ఎన్నో. ఉన్నాయని చెప్పారు.. వల్లభనేని వంశీ, కొడాలి నాని వాడిన మాటలకి, చేసిన చేష్టలకి సభ్య సమాజం వీళ్ళని ఎప్పుడో వెలివేసింది, వాళ్ళని చూసి సొంత కుటుంబ సభ్యులే అసహ్యించుకునే పరిస్థితి. మనుషులు వాడకూడని భాష వాడిన వంశీ, నాని లాంటి పశువులను సమర్థించి, ప్రోత్సహించే జగన్ రెడ్డికి పార్టీ నడిపే అర్హతే లేదు. వంశీ లాంటి మృగాలు ఉండాల్సింది జనంలో కాదు...జైలులో... మరో నాలుగైదు మృగాలు కూడా ఊచలు లెక్కపెట్టాల్సిందే అని విమర్శించారు.

## శివాలయంలో బహిరంగ వేలం పాటలు వాయిదా



**పెదకాకాని మేజర్ న్యూస్:**

మండల కేంద్రమైన పథకాన్నిలో వేంచేసి ఉన్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో2025-2026 మరియు 2026-2027 ఆర్ధిక సంవత్సరములకు వివిధ లెసెన్సు హక్కులకు ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు, సీల్డ్ టెండరు కమ్ బహిరంగ వేలము పాటలు ది.17.02.2025న జరుపుటకు గతంలో నిర్ణయించినారు ప్రస్తుతము గ్రాడ్యుయేట్ యమ్.యల్.సి. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున తాత్కలికముగా ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు, సీల్డ్ టెండరు కమ్ బహిరంగ వేలము పాటలను వాయిదా వేసినట్లు తిరిగి సదరు లెసెన్సు హక్కులకు ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు, సీల్డ్ టెండరు కమ్ బహిరంగ వేలము తేదీని పత్రికా ముఖముగా తెలియపరచగలమని దేవస్థాన ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ తెలిపారు.

## ఘనంగా సరోజినీ నాయుడు జయంతి వేడుకలు



**పెదకాకాని,మేజర్ న్యూస్ :**

పెదకాకాని శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం సరోజినీ నాయుడు 146వ,జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ ఎస్ ఎల్ ఈ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు కొల్లిపర ఆనందరావు ఇచ్చేశారు. ఈ సందర్భంగా చిత్రపటాన్ని పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు పద్యాల పోటీలు నిర్వహించారు.

## పారిశుధ్యం, డ్రైనేజీ శుభ్రతపై ప్రత్యేక దృష్టి

### పంచాయతీ సెక్రెటరీ కె .వివేకానంద

**దుగ్గిరాల ,మేజర్ న్యూస్**



దుగ్గిరాల గ్రామంలోని పారిశుధ్య పనుల్లో మెరుగుదల ఉండాలని డ్రైనేజీ శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టి వ్యర్థ పదార్థాలను తొలగించాలని పంచాయతీ సెక్రెటరీ కె .వివేకానంద అన్నారు.గురువారం దుగ్గిరాల గ్రామంలో పలు ప్రాంతాల్లో పారిశుధ్య సిబ్బందితో కలసి అవగాహన క.లిగేలా ప్రచారం నిర్వహిస్తూ పారిశుధ్య పనులను డ్రైనేజీలను పరిశీలించారు. ఈ సందర్భంగా సెక్రటరీ వివేకా నంద మాట్లాడుతూ గ్రామంలో ప్రజారోగ్య విభాగం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా పారిశుధ్య సిబ్బంది తమ ఇండ్లకు వచ్చినప్పుడు ఇంట్లో నుండి వచ్చే వ్యర్థ పదార్థాలను పారిశుధ్య సిబ్బందికి అందజేసి పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని పంచాయతీ సెక్రటరీ కే .వివేకానంద అవగాహన కల్పిస్తూ. గ్రామంలో ప్రచారం నిర్వహించారు.

## అంగన్వాడి కార్యకర్తలకు పోషక్ భీ పడాయి : శిక్షణ కార్యక్రమం



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్**

దుగ్గిరాల గ్రామంలోని బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం పోష.క్ బీ, పడాయి కార్యక్రమంలో భాగంగా. మంగళగిరి సమగ్ర శిశు అభివృద్ధి సేవ పథకం ప్రాజెక్టు ఆధ్వర్యంలో మూడురోజుల శిక్షణ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో కే.శ్రీనివాసరావు, ఎంఈఓ శ్రీనివాసరావు, తెనాలి జిల్లా డైట్ సెంటర్ అధికారి పావని, అంగన్వాడి సూపర్వైజర్ భవాని పాల్గొన్నారు. ముందుగా ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రసంగిస్తూ మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లల వికాసానికి సమగ్ర శిశు అభివృద్ధి శిక్షణ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పిల్లల వికాసానికి అంగన్వాడి కార్యకర్తలు దోహదపడి పాఠశాలలో చేరే విధంగా కృషి చేయాలన్నారు. పిల్లల్లో పోషణ కూడా ఎంతో ప్రాముఖ్యతగా. గుర్తించి పాఠశాలకు వెళ్లే విధంగా అంగన్వాడి కార్యకర్తలు కృషి చేయాలని శ్రీనివాసరావు అన్నారు. శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలు ఆరోగ్యంగా ఎదగాలంటే అంగన్వాడీ కార్యకర్తల పాత్ర చాలా ఉందన్నారు. తెనాలి జిల్లా డై.క్ సెంటర్ వైద్యాధికారి పావని మాట్లాడుతూ చిన్న పిల్లల్లో కలిగే లోపపోషణను ముందుగానే గుర్తించి అందుకు అవసరమైన పోషణను అందించి లోపపోషణను నివారించి ఆరోగ్యవంత మైన పిల్లలుగా తీర్చిదిద్దాలని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ భవాని మాట్లాడుతూ కార్యకర్తలందరూ తమ తమ పరిధిలోని పిల్లలను గుర్తించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ. కార్యక్ర మంలో హెల్త్ ఎడ్యుకేటర్ వి.సుబ్బారావు, డై క్ సెంటర్ సోషల్ వర్కర్ సుబ్బలక్ష్మి, 40మంది అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీని డ్రోన్స్ క్యాపిటల్‌గా అభివృద్ధి చేస్తాం

### ఆంధ్రప్రదేశ్ డ్రోన్స్ కార్పొరేషన్ ఎండీ దినేష్ కుమార్



**మంగళగిరి మేజర్ న్యూస్:**

ఆంధ్రప్రదేశను డ్రోన్స్ క్యాపిటల్‌గా అభివృద్ధి పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఏపీ డ్రోన్స్ కార్పొరేషన్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డి దినేష్ కుమార్ పేర్కొన్నారు. ఇప్పటికే ఓర్వకల్లులో డ్రోన్ సిటీని అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం 300 ఎవరాలను కేటాయించిందనీ, డోన్స్ తయారీ కంపెనీల నుంచి నూతన సృజనలను ఆహ్వానించి భవిష్యత్తులో ప్రభుత్వ పరంగా డ్రోన్ ల ద్వారా సేవలను విస్తృత పరచనున్నామని దినేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం నీరుకొండ ఎస్ఆర్ఎం యూనివర్సిటీని సందర్శించిన ఆయన ఇక్కడ ఏర్పాటు చేసిన వివిధ రకాల డ్రైన్ టెక్నాలజీలను పరిశీలించారు. అంతేకా కుండా అవి పనిచేస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో డ్రోన్సు అందుబాటులోకి తెచ్చిన వివిధ యూనివర్సిటీల విద్యార్థులతో ఆయన సంవాషించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ఎం యూనివర్సిటీ విద్యార్థి మణికంఠ ప్రదర్శించిన వైద్య పరికరాలు, మందుల సరఫరా డ్రోన్ పనితీరును పరిశీలించి విద్యార్థిని అభినందించారు. వస్తువుల డెలివరికి సంబంధించిన డ్రోన్ టెక్నాలజీని బాగా అభివృద్ధి చేయాలని సూచించారు. డ్రోన్స్ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు సహకారం అందించాలని యూనివర్సిటీ సివిల్ డిపార్ట్మెంట్ హెడ్వోడీ వార్డర్ రవితేజ, డ్రోన్ టెక్నాలజీ సెంటర్ కో ఆర్డినేటర్ డాక్టర్ ప్రజన్లు కార్పొరేషన్ వెంకీ దినేష్ కుమార్ను కోరారు. తాను మినిస్ట్రీ ఆఫ్ ఎవియేషన్ అధికారులతో మాట్లాడతానని ఎండీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విద్యార్థులు, ప్రొఫెసర్లు, డ్రోన్ కార్పొరేషన్ బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందు ఎండీ దినేష్ సమార్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్ కుమార్ను కలసి యూనివర్సిటీ వివరాలను తెల్చుకున్నారు.

## వివిఐటికు ఏఐసీటీఈ ఐడియా ల్యాబ్

### - వివిఐటి కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్



పెదకాకాని,మేజర్ న్యూస్ :- వివిఐటికు ఏఐసిటిఈ ఐడియా ల్యాబ్ కొరకు విబిఐటి కళాశాలకు రూ.90 లక్షల కేటాయించినట్లు వివిఐటి కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాశాఖ తెలిపారు.సాంకేతిక విద్యార్థులలో ఆవిష్కరణ, వ్యవస్థాపకత, డిజైన్ థింకింగ్లను పెంపొందించేందుకు ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ప్రారంభించిన ప్రతిష్టాత్మక " ఏఐసిటిఈ ఐడియా ల్యాబ్" (ఐడియా డెవలప్మెంట్ ఎవల్యుషన్ అండ్ అప్లికేషన్)ను ఎవిఐటి కళాశాలకు కేటాయిండం జరిగిందని తెలిపారు. సాంకేతిక విద్యాసంస్థల యొక్క నాణ్యమైన విద్యాప్రమాణాలు మరియు ఆవిష్కరణల యందు చేస్తున్న కృషికి గుర్తింపుగా దేశ వ్యాప్తంగా సాంకేతిక విద్యాలయాలలో ఏఐసీటిఈ 113 ల్యాబ్లను ఏర్పాటుచేయగా వివిఐటి కళాశాల ఒకటని వివరించారు సాంకేతిక విద్యలో అనుభవపూర్వక అభ్యాసం, వ్యవస్థాపకత,ఆవిష్కరణల రూపకల్పన దిశగా విద్యార్థులను ప్రోత్సహించడం ఈ ల్యాబ్స్ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఏఐసీటీఈ ఐడియా ల్యాబ్స్ సృజనాత్మకత, సాంకేతికతను వినియోగించి వాస్తవ ప్రపంచ సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా పరిశ్రమ అవసరాలకు తగట్టు విద్యార్థులను సన్నద్ధం చేయడం,నిపుణుల సలహాలు అందించడం జరుగుతుదని తెలిపారు. రోబోటిక్స్, 3డీ ప్రింటర్స్, ఐఒటీ కిట్స్ వంటి అధునాతన సాంకేతిక సాధనాలు ఈ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. ప్రాజెక్ట్ చీఫ్ మెంటర్ ప్రిన్సిపల్ డా.వై. మల్లికార్జున రెడ్డి, కోర్డినేటర్ గా డా. ఎం.వై. భానుమూర్తి, కో-కోర్డినేటర్ గా డా.టి.శ్రీనివాసరావు వ్యవహరించనున్నట్లు తెలిపారు.

## శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి

**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :**





వెల్దుర్తి మండలంలోని గుండ్లపాడు గ్రామం నందు టిడిపి కార్యకర్త కంభంపాటి దానియేలు కుమారుని వివాహ వేడుకలలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త తోట సాయి కుమార్తె పుట్టినరోజు సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గుండ్ల పాడు టిడిపి యువ నాయకులు తోట వీరాంజనేయులు, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 19 నుండి 22 వరకు టి.సి.సి -2025 టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సుకు పరీక్షలు

### జిల్లా విద్యాశాఖాధికారి, సి.వి.రేణుక

**గుంటూరు మేజర్ న్యూస్ :**

టి. సి.సి -2025 టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు(డ్రాయింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీలో లోయర్ గ్రేడ్, హయ్యర్ గ్రేడ్) పరీక్షలను ది.19-02-2025 నుండి 22-02-2025 వరకు నిర్వహిస్తున్నట్లు గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి, సి.వి.రేణుక, అసిస్టెంట్ కమీషనర్, పి.వెంటకరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కావున అభ్యర్థులు పరీక్ష హాల్ టికెట్ లను %ఉఉఉ.ఎంఖుజా.శీతీ్గ% ఆన్లైన్లో ఉన్న వెబ్ సైట్ చిరునామాలో ది.10-02-2025 నుండి అందుబాటులో ఉంటాయన్నారు. అభ్యర్థులు వెబ్ సైట్ లో డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడమైనది. 1. స్టాల్ బాలికల ఉన్నత పాఠశాల, నగరంపాలెం, గుంటూరు నందు టైలరింగ్ లో 62 మంది అభ్యర్థులు మరియు 2. గుంటూరు చలమయ్య సాధు సుబ్రమణ్యం ఉన్నత పాఠశాల, గుంటూరు నందు డ్రాయింగ్ లో 117 మంది అభ్యర్థులు చేశామన్నారు. ఈ పరీక్షలకు 179 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని. ఈ పరీక్షలు ప్రతిరోజు ఉదయం 10:30 గంటల నుంచి 12:30 గంటల తిరిగి మధ్యాహ్నం 2-00 గంటల నుండి 4:30 వరకు వరకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రమునకు ఒక గంట ముందుగా హాజరు కావాలి. హాల్ టికెట్ తో పాటు ప్రభుత్వ గుర్తింపు ఉన్న ఆధార్ కార్డు, పాన్ కార్డు, లేదా డ్రైవింగ్ లైసెన్సు వెంట తీసుకొని పరీక్షా కేంద్రమునకు హాజరు కావాలన్నారు.

## కెఎల్ యు పరిశోధనా విద్యార్థిని లక్ష్మి సౌమ్య ఫ్రాన్స్ ట్రావెల్ అవార్డుకు ఎంపిక

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**



వడ్డేశ్వరం కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ బయోటెక్నాలజీలో పీహెచ్డీ విద్యార్థినిగా పరిశోధనలు చేస్తున్న లక్ష్మి సౌమ్య ఈమని న్యూరోకెమిస్ట్రు ఫ్రాన్స్ ట్రావెల్ అవార్డుకు ఎంపికైనట్లు వర్శిటీ ప్రో చాన్సలర్ డాక్టర్ కెఎస్.జగన్నాథరావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెఎల్ బయోటెక్నాలజీలో విభాగంలో పిహెచ్.డి విద్యార్థినిగా మెదడులోని నరాలకు కలిగే పలు రకాల వ్యాధులపై ఆమె పరిశోధన చేస్తున్నట్లు తెలిపారు. అందులో ప్రధానంగా పార్కిన్ సన్ అనే వణుకుడు వ్యాధికి కర్కుమిన్ గ్లైకోసైడ్ అనే గ్రంథం యొక్క మాలిక్యూల్ని ఉపయోగించి నూతన ఔషధాలను కనిపెట్టడానికి కృషిచేస్తున్న లక్ష్మీ సౌమ్య లోతైన పరిశోధనల కోసం అమెరికాలోని ప్రముఖ పరిశోధన శాలకు పంపడానికి ఫ్రాన్స్ కు చెందిన అంతర్జాతీయ పరిశోధనా సమాజం ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నుండి కేవలం ఒక్కరిని మాత్రమే ఫ్రాన్స్ వారు ఎంపిక చేశారని అన్నారు. ఈ ఏడాది ఆగస్టు 14 నుండి 24 వరకు యుఎస్ఎ లో జరగనున్న ఓ అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పలు రకాల పరశోధనలను నిర్వహించి తిరిగి భారత్ కు ఆగస్టు 25న చేరుకుంటారని చెప్పారు. అమెరికా పర్యటనలో ఆమెకు పూర్తి ప్రయాణ ఖర్చులతో పాటు వసతి తదితరాలను ఫ్రాన్స్ ట్రావెల్ అవార్డు క్రింద ఫ్రాన్స్ వారే చెల్లిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వర్శిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ డాక్టర్ కె.రాజశేఖరరావు, ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, బయో టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ వి.ప్రవీణ్ తదితరులు లక్ష్మి సౌమ్యను అభినందించారు.

## గర్భిణీలకు ప్రోటీన్ పౌడర్ పంపిణీ



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

నగరంలోని ఇందిరానగర్ యూపీహెచ్సీలో ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం గర్భిణీ మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించి, ప్రోటీన్ పౌడర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సాయి ప్రసాద్, హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష గర్భిణీ మహిళలు వారి ప్రసూతి కాలంలో కలిగే రక్తహీనత, గర్భధారణ సమయంలో వచ్చే రక్త పోటు తదితర సమస్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గర్భిణీ మహిళలు తీసుకోవాల్సిన పోషక విలువలతో కూడిన ఆహారంపై అవగాహన కల్పించారు. గర్భిణీ మహిళలు ప్రసవించిన తర్వాత నవజాత శిశువులకు వ్యాధులు సోకకుండా ఎలా సంరక్షించుకోవాలి అనే విషయాలను కూడా వారికి వివరించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ సత్య సాయి భజన మండలి గర్భిణీ మహిళలకు పోషక విలువలు కలిగిన పౌడర్ ను పంపిణీ చేశారు. డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ అనూష చేతుల మీదుగా ప్రోటీన్ పౌడర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి సేవా సంస్థల రాష్ట్ర మెడికల్ ఇంచార్జ్ పూసపాటి సాయి కృష్ణ, భజన మండలి కన్వీనర్ డాక్టర్ రామారావు, డాక్టర్ ఉజ్మా ఫర్హాన, ఎయిమ్స్ వైద్యులు డాక్టర్ కార్తీక్, హెల్త్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఆంజనేయ స్వామి శ్రీచక్రస్నానం

**తెనాలి, మేజర్ న్యూస్**

స్థానిక షరాఫ్ బజార్లోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో బుధవారం ఉదయం శ్రీచక్ర స్నానం, పూర్ణాహుతి, సాయంత్రం ధ్వజ అవరోహణ, ద్వాదశ ప్రదక్షిణలు, పవళింపు సేవలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ వంశపారం పర్య అర్చకులు రొంపిచర్ల శ్రీనివాసమూర్తి పర్యవేక్షణలో, వేదాంతం నాగ మారుతి బృందం వైఖానస ఆగమ రీతిలో వైదిక క్రతువు ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలను ఉద్దేశించి ఆలయ ఈవో అవుతు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించే కార్యక్రమాలను వివరించారు. ఉత్సవాలు చివరి రోజున శుక్రవారం పుష్పోత్సవం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో నితిన్ శాండిల్య దంపతులు, గుడివాడ బాలకృష్ణ దంపతులు, దివ్వేల శ్రీనివాసరావు దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్ సురేష్, వ్యవస్థాపక కుటుంబ సభ్యులు నితిన్ శాండిల్య, శ్రీ విఖన ట్రస్ట్ సభ్యులు మూర్తి వెంకటేశ్వరరావు, గుడివాడ బాలకృష్ణ, జంధ్యం రామారావు, మదుపల్లి చంద్రశేఖర్, సంకీర్తన బృందం అధ్యక్షురాలు మూర్తి అనురాధ, సభ్యులు పాల్గొన్నారు.



## జంక్ ఫుడ్ ఆరోగ్యానికి హానికరం

**మంగళగిరి,మేజర్ న్యూస్:**



వడ్డేశ్వరం కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ లోని సెంటర్ ఫర్ ఎక్స్టెన్షన్ యాక్టివిటీస్ (సీఈఏ) ఆధ్వర్యంలో గురువారం మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెదవడ్లపూడి లో ప్రజలకు సీఈఏ విద్యార్థినీ విద్యార్థులు జంక్ ఫుడ్ వలన కలిగే నష్టాల గురించి వివరించారు. జంక్ ఫుడ్ ఎక్కువగా తినడం వలన షుగరు వస్తుందన్నారు. ఎక్కువ రోజులు నిల్వ చేసిన పదార్థాలను తినడం వలన శరీరంలో కొవ్వు శాతం ఎక్కువగా పేరుకుపోతుందని అన్నారు. దీని వలన కిడ్నీ, గుండె సంభందింత వ్యాధులతో పాటు, అధిక బరువు పెరిగి జీర్ణ వ్యవస్థ దెబ్బతింటుందన్నారు. దీని వలన చిన్న వయస్సులోనే క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు కూడ సంక్రమిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఈ.ఏ. కో-ఆర్డినేటర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, సి.ఈ.ఏ. ప్రోగ్రాం ఇంచార్జి డాక్టర్ సుబ్రహ్మణ్యం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించినందుకు గాను వర్శిటీ ఇంచార్జ్ వైస్ చాన్సలర్ డాక్టర్ కె. రాజశేఖర రావు, ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ కె.సుబ్బారావు, విద్యార్థుల విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కే. ఆర్.ఎస్. ప్రసాద్ తదితరులు అభినందించారు.

## పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కే ఎస్ లక్ష్మణరావుకు గ్రామ, వార్డు వాలంటీర్ల మద్దతు

### వాలంటీర్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు హుమాయున్ భాషా

**గుంటూరు మేజర్ న్యూస్ :**



పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలలో కృష్ణ గుంటూరు నియోజకవర్గ పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు కు తమ సంపూర్ణమైన మద్దతు ఇస్తున్నామని ఏపీ గ్రామ వార్డు వాలంటీర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు హుమాయూన్ భాష తెలిపారు. గురువారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయం నందు వాలంటీర్ సంఘం సమావేశంలో జరగనున్న శాసనమండలి ఎన్నికలలో పిడిఎఫ్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని నిర్ణయించారు తెలిపారు. కూటమి తరపున ఎన్నికలకు ముందు వాలంటీర్లకు 10000 జీతం ఇస్తామని మెరుగైన సేవలు ప్రజలకు అందించేందుకు వినియోగించు కుంటామని చెప్పి ఎనిమిది నెలలు అవుతుంది వాలంటీర్ల గురించి పట్టించుకున్న పాపం లేదన్నారు. వాలంటీర్లకు తప్పుడు వాగ్దానాలు ఇచ్చి మోసపెట్టినటువంటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై 420 కేసు పెట్టాలన్నారు. చదువుకున్న అనేకమంది పేద కుటుంబాల నుండి ఉన్నవారు మాత్రమే వాలంటీర్లుగా ఉన్నారని వారి జీవితాలతో అధికారంలో రావటం కోసం అనేక రకాల హామీలు ఇచ్చి తీరా వచ్చిన తర్వాత అవన్నీ గాలికి వదిలేయడం ఎంత వరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. మా సమస్యలపై శాసన మండలిలో ప్రశ్నించేవారు గాని, నిజాయితీగా ప్రజల కోసం నిలబడే వారు కానీ ఉన్నారంటే వారు పిడిఎఫ్ అభ్యర్థి కే ఎస్ లక్ష్మణరావు అని అన్నారు. అందుకోసం ప్రతి ఒక్క వాలంటీర్ లక్ష్మణరావు గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

### ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా
## మునగాల పూర్ణిమ లక్ష్మి నియామకం

**మంగళగిరి, మేజర్ న్యూస్:**



విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర మహాసభ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా మంగళగిరికి చెందిన మునగాల పూర్ణిమ లక్ష్మి ని నియమించారు. మంగళగిరి వి జె డిగ్రీ కాలేజీలో బీఎస్సీ కంప్యూటర్స్ విద్య అభ్యసిస్తున్న పూర్ణిమ లక్ష్మి జాతీయ పునర్నిర్మాణమే లక్ష్యంగా నిరంతరం విద్యారంగ సమస్యల పట్ల రాజీలేని పోరాటం చేస్తానని, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా తనను నియమించిన రాష్ట్ర శాఖకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు

**- నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**



**గుంటూరు నగర పాలక సంస్థ,మేజర్ న్యూస్ :**

గుంటూరు నగర పరిధిలో అభివృద్ధి పనులను స్థానిక ప్రజల అవసరాల రీత్యా ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని, చేపట్టిన పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. గురువారం కమిషనర్ తమ రోజువారీ పర్యటనలో భాగంగా ఆదర్శ నగర్, ఏటి అగ్రహారం, పెద్ద పలకలూరు, స్వర్ణాంధ్ర నగర్, తారకరామ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులైన రోడ్లు, డ్రైన్లు స్థానిక ప్రజల అవసరాల రీత్యా, ప్రాధాన్యత క్రమంలో చేపట్టడానికి ఇంజిరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చేపట్టిన పనుల్లో జాప్యం జరిగితే ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా ఉంటుందని, పనులను నిర్దేశిత గడువు మేరకు పూర్తి చేయడానికి ఇంజినీరింగ్ అధికారులు భాధ్యత తీసుకోవాలన్నారు. ఇప్పటికే నగరంలో జరిగిన సిసి రోడ్లు, డ్రైన్ల నాణ్యతపై పలు ఫిర్యాదులు అందుతున్నాయని, బిల్లుల చెల్లింపు చేయడానికి ముందుగా ప్రతి పనిని పూర్తి స్థాయి పరిశీలన చేస్తామని, అందులో నాణ్యతలోపాన్ని గుర్తిస్తే సంబందిత అధికారులు భాధ్యత వహించాలని స్పష్టం చేశారు. నూతన రోడ్ నిర్మాణ పనులు తప్పనిసరిగా డ్రైన్ నిర్మాణం చేసిన తర్వాతనే చేయాలని, రోడ్ డ్రైన్ టు డ్రైన్ జరిగేలా ప్రతిపాదనలు ఉండాలని ఆదేశించారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని వార్డ్ సచివాలయాల వారీగా త్రాగునీటి పైప్ లైన్ లీకులు, మరమత్తులు చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని, ప్రజల నుండి త్రాగునీటి సరఫరాపై ఫిర్యాదులు రాకుండా క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. తొలుత ఏటి అగ్రహారం మస్టర్ పాయింట్ ని తనిఖీ చేసి, కార్మికుల హాజరుని తనిఖీ చేసి, డివిజన్ పరిధిలో పారిశుధ్య పనులపై ఇన్స్పెక్టర్, కార్యదర్శులకు తగు ఆదేశాలు జారీ చేశారు. పర్యటనలో డిఈఈలు మధుసూదన్, రమేష్ బాబు, ఆర్ఓ రవికిరణ్ రెడ్డి, ఎస్ఎస్ లు ఆనంద కుమార్, సోమశేఖర్, టిపిఎస్ లు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మణిపాల్ ఆసుపత్రికి అసోసియేషన్ ఆఫ్ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్అవార్డు

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**




భారతదేశంలోని అసోసియేషన్ ఆఫ్ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ (ఎహెచ్ పీఐ) ప్రతిష్టాత్మక ఎక్సలెన్స్ ఇన్ హెల్త్‌కేర్ అవార్డ్స్ 2024ను ప్రకటించింది. ఈ అవార్డుల్లో, మణిపాల్ విజయవాడ హాస్పిటల్ అత్యుత్తమ క్రిటికల్ కేర్ (అత్యుత్తమ సంరక్షణ) సేవల్లో విశేషంగా రాణించినందుకుగాను 'ఎక్సలెన్స్ ఇన్ క్రిటికల్ కేర్ సర్వీసెస్' ప్రత్యేక పురస్కారాన్ని అందుకుంది.

ఈ అవార్డును జనవరి 31 – ఫిబ్రవరి 1, 2025లో కేరళ, కొచ్చిలో జరిగిన వేడుకలో అందజేశారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆసుపత్రులలో అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్న సంస్థలను ఈ అవార్డుతో గౌరవించారు. మణిపాల్ ఆసుపత్రి అత్యున్నత స్థాయిలో అత్యుత్తమ వైద్య సంరక్షణ, అత్యాధునిక వైద్య పద్ధతులు, రోగులకు అంకితభావంతో సేవలు అందించడాన్ని గుర్తించి ఈ అవార్డు లభించింది. ఈ అవార్డును హాస్పిటల్ తరఫున డాక్టర్ టి. శ్రీనివాస్ రావు (క్రిటికల్ కేర్ విభాగాధిపతి), డాక్టర్ ఉత్తమ్ శర్మ (మెడికల్ సూపరింటెండెంట్) స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపాల్ ఆసుపత్రి రోగుల సంక్షేమం కోసం ఎప్పుడూ ముందుండి పనిచేస్తుందని, ఈ అవార్డు తమ ప్రయత్నాలను మరింత ప్రోత్సహిస్తుందని అన్నారు. మణిపాల్ హాస్పిటల్స్, విజయవాడ క్లస్టర్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి మాట్లాడుతూ అసోసియేషన్ ఆఫ్ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ నుండి అత్యుత్తమ అత్యవసర వైద్య సేవల పురస్కారం అందుకోవడం మాకు గొప్ప గౌరవంగా ఉందని, మా వైద్య బృందం రోజూ అంకితభావంతో పనిచేస్తుందన్నారు. ఈ గుర్తింపు వారికో గొప్ప ప్రోత్సాహమని, ఈ అవార్డు మమ్మల్ని మరింత ప్రేరేపించి, అత్యవసర వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడానికి తోడ్పడుతుందని తెలిపారు.

## కార్పొరేట్ కిడ్నీ వ్యాధికి కేరాఫ్ వేదాంత

**మాకు మదర్ తెరిసా స్ఫూర్తి**

**అత్యాధునిక వైద్యం సేవలు**

**కిడ్నీ వ్యాధిపై అవగాహన సదస్సులు**

**గుంటూరు వైద్యం ,మేజర్ న్యూస్**

రాష్ట్ర రాజధాని గుంటూరులో మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నారు కిడ్నీ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించి డాక్టర్ల సూచనలు సలహా మేరకు డయాలసిస్ చేసుకుంటూ జీవితకాలం మొత్తం హాయిగా జీవించవచ్చునట్లు డాక్టర్ రామకృష్ణ వివరించారు పేదలకు ఆరోగ్యశ్రీ లో ఉచితంగా కిడ్నీ వ్యాధి కి వైద్యం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. నేడు పోటీ ప్రపంచంలో ప్రజలు పరిగెత్తుతూ ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారని గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉండటం వలన ఆరోగ్యానికి సంబంధించినటు వంటి విషయాలు పెద్దలు పిల్లలకు తెలియ చెప్పేవారు నేడు ఉమ్మడి కుటుంబాలు అంతరించిపోవడంతో జంక్ ఫుడ్ కు అలవాటు పడి అనారోగ్యాలు గురవుతున్నారటరు ఆయన తెలిపారుముఖ్యంగా ఉద్యోగస్తులు ఒత్తిడి గురవుతూ దీర్ఘకాలిక వ్యాధులకు గురవుతున్నారన్నారు ప్రతి ఒక్కరూ ఉదయం 30 నిమిషాల నుండి 50 నిమిషాలు ధ్యానం యోగ నడక వీటిలో ఏది ఇష్టమైతే ఎంచుకొని శరీరానికి పని చెప్పడం ద్వారా కిడ్నీ వ్యాధులను దూరంగా ఉండొచ్చు అన్నారు సమతుల్య ఆహారంతో చక్కని శరీరాన్ని కాపాడుకోవచ్చు అన్నారు కిడ్నీ వ్యాధి వచ్చినవారు ఆందోళనకు గురవుతున్నారని దీంతో శరీరం వైద్యానికి సహకరించకపోవడంతో చాలామంది చనిపోతున్నట్లు సర్వేలు చెప్తున్నాయి ప్రస్తుతం టెక్నాలజీతో కూడినటువంటి వైద్యం ద్వారా కిడ్నీ వ్యాధిని పూర్తిగా తగ్గించి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే ప్యాకేజీలు మా వైద్యశాల నందు అందుబాటులో ఉన్నాయన్నారు గతంలో కిడ్నీ వ్యాధి వస్తే మద్రాసు వేరే రాష్ట్రాలకు వెళ్లి వైద్యం కొనుక్కునే పరిస్థితి ఉంది ప్రస్తుతంమా డాక్టర్ల బృందం ప్రత్యేక ప్రణాళికల ద్వారా కిడ్నీ వ్యాధిగ్రస్తులకు కార్పొరేటవైద్యం అందిస్తున్నట్లు ఆయన వివరించారు నిత్యం పేషెంట్లకు అందుబాటులో డాక్టర్లు ఉంటున్నారు అంతే కాకుండా 24 గంటలు పేషెంట్లకు డయాలసిస్ సేవలు అందుబాటులో ఉంటున్నాయన్నారు ప్రజలు కిడ్నీ వ్యాధికి పై ఆందోళన గురికాకుండా ప్రాథమిక దశలోనే రోగ నిర్ధారణ చేసుకొని సుఖ సంతోషాలతో హాయిగా జీవించే లాగా వేదాంత ఆస్పత్రిలో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## విద్యుత్ రీడర్లకు జీతాలు చెల్లించాలి

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :**

విద్యుత్ రీడర్లకు మూడు నెలల నుంచి జీతాలు లేవని గురువారం ఎస్పీకి ఫిర్యాదుచేశారు. గుంటూరు టౌన్ లో మూడు నెలల నుండి విద్యుత్ బిల్లులు తీసే రీడర్లకు జీతాలు లేకపోవడంతో వారి కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మూర్తి విచారించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఈ తంతు జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రిడర్లకు జీతాలు ఇచ్చి సకాలంలో ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో రీడర్లు పాల్గొన్నారు.



## క్షేత్రస్థాయి ఎన్నికల ప్రచారంలో ఆలపాటి



**తెనాలి, మేజర్ న్యూస్**

ప్రజలు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం తమదైన విధానంతో అభివృద్ధి బాటలు వేస్తున్నదని మాజీ మంత్రి, ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టబద్దుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఈనెల 27వ తేదీన నిర్వహించనున్న నేపథ్యంలో ఎన్నికల ప్రచారాన్ని కూటమి శ్రేణులు విస్తృతం చేశారు. ఈ క్రమంలో గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పార్టీ శ్రేణులతో, కూటమి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పార్కులలో నిర్వహించారు. కొత్తపేటలోని ఎల్ఐసి కార్యాలయానికి వెళ్లిన తరుణంలో ఆలపాటికి ఘన స్వాగతం లభించింది. కార్యాలయ అధికారులు, ఉద్యోగులతో మాట్లాడిన ఆయన పట్టభద్రుల ఓటు ప్రాధాన్యతను వివరించారు. కూటమి ప్రభుత్వానికి, పట్టభద్రులకు మధ్య వారధిలా సమస్యల సాధనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అనంతరం చినరావూరు పార్కుకి వెళ్లి సీనియర్ సిటిజన్స్ ను వాకర్స్ ను కలిసి పట్టబద్దుల ఎమ్మెల్సీగా తన విజయానికి తోడ్పడాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వం మిగిల్చిన అవినీతి రాజకీయ మరకలను సరిదిద్దు కుంటూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాన్ని తమదైన విధానంతో ముందుకు తీసుకు వెళుతున్నారని అన్నారు. రూ. 6,33,568 కోట్లు మేర పెట్టుబడులతో ఏర్పడే పరిశ్రమల కంపెనీల ద్వారా 4 లక్షల 10వేల125 మందికి ఉద్యోగ అవకాశాలు లభించేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు. తెనాలి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ ఆదోని ఎమ్మెల్సీ బీటీ నాయుడు, రాష్ట్ర పార్టీ నాయకులు షేక్ కరిముల్లా, పులివెందుల టిడిపి నాయకులు పార్థసారథి రెడ్డి, పట్టణములోని తెలుగుదేశం పార్టీ, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు, ఆలపాటి ఎన్నికల ప్రచారంలో పాల్గొని, నమూనా బ్యాలెట్ పేపర్లను పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు.

# ఆస్తి పన్ను వసూళ్ళలో నిర్లక్ష్యాన్ని సహించబోం

## నలుగురు రెవిన్యూ ఇన్స్పెక్టర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయండి : నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు నగర పాలక సంస్థ,మేజర్ న్యూస్ :

గుంటూరు నగరంలో ఆస్తి పన్ను వసూళ్ళలో నిర్లక్ష్యాన్ని సహించబోమని, గత వారం రోజుల్లో జీరో వసూళ్లు చేసిన 7 మంది అడ్మిన్ కార్యదర్శులను విధుల నుండి సస్పెండ్ చేయాలని, పర్యవేక్షణ లోపం పై 4 మంది రెవిన్యూ ఇన్స్పెక్టర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అదనపు కమీషనర్ ను ఆదేశించారు. గురువారం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరం నందు రెవిన్యూ విభాగం అధికారులతో ఆస్తి పన్ను వసూళ్ళపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.



సదరు సమావేశంలో తొలుతగా సచివాలయాల వారీగా ఉన్న డిమాండ్, గత వారం రోజుల పన్ను వసూళ్ళ వివరాలను అడిగి తెలుసుకొని, యం. నాగరాజు (14), డి.జయలక్ష్మి (7), యస్.కె.బి అరుణ్ కుమార్ (154), జె.పవన్ కుమార్(191), కె. కామేశ్వర రావు (163), షేక్ షబీన (40), జి. రేవంత్ నాగసాయి (60) అడ్మిన్ కార్యదర్శులను, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లైన ఖజావలి, కాశయ్య, సుబ్బారావు, నాగరాజులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలనీ అదనపు కమీషనర్ ను ఆదేశించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ నగరాభివృద్దిలో ఆసి పన్ను వసూళ్లు ఎంతో కీలకమని, పన్ను వసూళ్ళ పై ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అస్సేస్మెంట్ ల వారీగా డిమాండ్ నోటీసుల పంపిణీ పూర్తి చేయాలని, ఇంచార్జ్ అద్మిన్లు ఉన్న చోట ఆర్.ఐ లు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఆర్.ఓ ల వారీగా పన్ను వసూళ్ళపై మార్చ్ వరకు రోజువారీ నిర్దేశించుకోవడం, సమీక్షించుకోవడం చేయాలన్నారు. దీర్ఘకాలం పెద్దమొత్తంలో బకాయిలు ఉండి చెల్లించని కమర్షియల్ సంస్థలను చట్ట ప్రకారం పంచనామా జరిపి సీజ్ చేయాలన్నారు. డిప్యూటీ కమీషనర్లు ప్రతి రోజు పన్ను వసూళ్ళ పురోగతి పై సమీక్షించి ఏదో ఒక ప్రాంతంలో వసూళ్ళలో పాల్గొనాలన్నారు. అండర్ అస్సేస్మెంట్లు, అన్ అస్సేస్మెంట్లు ఉండటానికి వీలులేదని, నిర్మాణ దశలో ఉన్న నిర్మాణాలకు ఖాళీ స్థల పన్ను విధించాలన్నారు. అపార్ట్మెంట్లలో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల కొరకు వేచి ఉండకుండా నివాసం ఉంటున్న ప్రతి ప్లాటుకు పన్ను విధించాలని ఆదేశించారు. వాటర్ చార్జెస్ చెల్లించని వారి గృహాలకు వాటర్ కనెక్షన్లను కట్ చేయాలని కార్యదర్శులను ఆదేశించారు. షాప్ లీజులు పూర్తైన వాటికి నిబంధనల ప్రకారం లీజులను పునరుద్దరించాలని, అలాగే 25 సంవత్సరాలు పై బడిన వాటికి టెండర్ ప్రక్రియ నిర్వహించాల ని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. సదరు సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సి.హెచ్. శ్రీనివాసరావు, టి. వెంకట కృష్ణయ్య, ఆర్.ఓ లు రవికిరణ్ రెడ్డి, సాదిక్ బాషా, రెహమాన్, మదన్ గోపాల్, ఆర్.ఐ లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా వ్యాపారాలు చేసుకోవాలి

## - రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్





మంగళగిరి, మేజర్ న్యూస్:

చిరు వ్యాపారస్తులు, దుకాణదారులు రోడ్డు కిరువైపులా ట్రాఫిక్ కు ఇబ్బందులు లేకుండా వ్యాపారాలు చేసుకోవాలని మంగళగిరి రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ వెంకట్ సూచించారు. గురువారం ఆయన తన సిబ్బందితో మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి ఆత్మకూరు జంక్షన్ వద్ద ట్రాఫిక్ ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట్ మాట్లాడుతూ...పాఠశాలలు, కళాశాలలు వదిలే సమయంలో ఆత్మకూరు జంక్షన్ వద్ద చిరు వ్యాపారులు రోడ్లు వెంబడి బండ్లు పెట్టడం వల్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడటంతో పాటు తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.చిరు వ్యాపారస్తులు మార్జిన్ దిగువన బండ్లు పెట్టుకుని వ్యాపారాలు నిర్వహించుకోవాలని సూచించారు. చిరు వ్యాపారులు రోడ్లపై బండ్లు ఏర్పాటు చేసి వాహనదారులకు, విద్యార్థులకు ఇబ్బంది కలిగిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# గుర్తుతెలియని మృతదేహం లభ్యం



ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ :

మండల పరిధిలోని గుంటూరు బ్రాంచ్ కెనాల్ లో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైందని ముప్పాళ్ళ పోలీసులు తెలిపారు. గురువారం స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహం సుమారు 30 నుండి 35 సంవత్సరముల మధ్య వయసు గల గుర్తించబడని మగ వ్యక్తిది. శవము పై బ్లూ రంగు పై తెలుపు నలుపు చారలు కలిగిన ఫుల్ హాండ్స్ గళ్ళ చొక్కా, ఎడమ అరచేయి వెనుక చూపుడువేలు బొటనవేలు మధ్య భాగంలో ఇ.పవన్ అని పచ్చబొట్టు ఉందని పోలీసులు తెలిపారు. గ్రామ రెవిన్యూ అధికారి ఇచ్చిన రిపోర్టు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు దర్యాప్తు చేస్తున్నారు.

# ఓటు వినియోగం పై అవగాహన సదస్సు

## - హిందూ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం వి నాగభూషణం

గుంటూరు సిటీ మేజర్ న్యూస్

స్థానిక అమరావతి రోడ్డ గల హిందూ ఫార్మసీ కళాశాలలో జాతీయ సేవా సంస్థ ఎన్ఎస్ఎస్ గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, స్కిల్ డెవలప్మెంట్ శాఖ వారు సంయుక్తంగా ఓటర్ నమోదు, ఓటు హక్కు వినియోగంపై అవగాహన సదస్సు గురువారం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం వి నాగభూషణం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ మన రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య పద్ధతిలో కేంద్ర ప్రభుత్వంలోని లోకసభ, రాజ్యసభ, రాష్ట్ర ప్రభుత్వాలలో రాష్ట్ర ఎగువ సభ సభ్యులను ఎంపిక చేస్తారని వాటి ప్రయోజనాల గురించి విద్యార్థులకు తెలిపారు. ఓటు అర్హత పొందిన విద్యార్థులు, అధ్యాపకులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్వహించే ఎన్నికలలో పాల్గొని నిజాయి తీపరులైన నాయకులు ఎంపిక చేసి తమ ఓటు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గుంటూరు స్వీప్ నోడల్ ఆఫీసర్ కే సంజీవరావు మాట్లాడుతూ ఓటరుగా గర్విస్తున్నాను... ఓటు వేటకు సిద్ధంగా ఉన్నాను... అనే అంశంపై కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన



ప్రోమో వీడియోను ప్రదర్శించారు. విద్యార్థుల చేత ఓటు నమోదు చేసుకునే ఓటింగ్ కార్యక్రమంలో పాల్గొనాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్ మధుసూదన్ రావు, జీఎంసి ప్రతినిధులు సూరజ్ కుమార్, ఎంప్లాయిమెంట్ ఎక్సైజ్ ఆఫీసర్ రమాదేవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి సీతారామయ్య, డాక్టర్ ఏ రాజేష్, జే శివ జ్యోతి, సిహెచ్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలను ప్రారంభించిన యరపతినేని నిఖిల్

మాచవరం మేజర్ న్యూస్



మాచవరంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వార్ల కళ్యాణ మహోత్సవ వేడుకలు పురస్కరించుకొని గురువారం నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలను గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస రావు కుమారుడు యువ నాయకులు యరపతినేని నిఖిల్ ప్రారంభించారు ఈ సందర్భంగా యరపతినేని నిఖిల్ ముందుగా ఎడ్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వయంగా ఎడ్లను తోలుతూ ఈ పోటీలను ప్రారంభించారు యురపతినేని నిఖిల్ మాట్లాడుతూ ఎడ్ల జతల యజమానులు ఐక్యంగా ఉండాలని ఆయన సూచించారు అనంతరం క్రీడా కమిటీ యరపతినేని ఘనంగా సన్మానించారు గురువారం 6 పండ్లు విభాగంలో మొత్తం తొమ్మిది జతలు పోటీల్లో పాల్గొన్నాయని కమిటీ తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ బడిగుంచల వెంకటేశ్వర్లు, యద్దపల్లి రామారావు,యామని రామారావు, పుసులూరి రామయ్య ,శౌరి బాబు ఏదుల కోటేశ్వరరావు శ్రీనివాసరావు అల్లావుద్దీన్ సయ్యద్ అబ్బుల్లా చింతా సాంబయ్య చిట్టిప్రోలు నరసింహారావు శ్రీనివాసరావు గుండా వెంకటేశ్వర్లు ఇంకా టిడిపి నాయకులతోపాటు కూటమి నాయకులు ఎడ్ల పోటీల నిర్వాహకులు పాల్గొన్నారు.

# మిర్చి రైతుల ఆదుకోకపోతే ఆందోళన తప్పదు- కంచుమాటి అజయ్

గుంటూరు మేజర్ న్యూస్:

మిర్చి రైతులు ధర లేక మరోక వైపు దోపిడికి గురవుతూ గందరగోళ పరిస్థితుల్లో ఉన్నారని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ అన్నారు.గురువారం బ్రాడీపేట లోని రైతు సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు మిర్చి యార్డు ఆసియా లోని అతి పెద్ద మార్కెట్ వ్యవస్థగా పేరుందిందన్నారు. ఇలాంటి మిర్చి యార్డును నేడు మాయ బజారుగా మార్చి వేశారన్నారు. మిర్చి తీసుకొచ్చిన రైతులు ధర లేక మరోక వైపు రకరకాల దోపిడి గురవుతూ కుదేలవుతున్నా రన్నారు. గత ఏడాది ఫిబ్రవరిలో రూ. 18,000 ఉన్న మిర్చి రేటు ఈ ఏడాది కేవలం 10000 లోపే ఉండటం చాలా దారుణం అన్నారు. ఎరువులు, పెస్టిసైడ్స్ ,డీజిల్ రేట్లు పెరిగిపోవడంతో ఎకరాకు రెండు లక్షల రూపాయలు పైనే ఖర్చు అవుతుందన్నారు. రకరకాల తెగులుతో దిగుబడి సగాన్ని తగ్గిపోయిందన్నారు. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు కనీసం క్షేత్రస్థాయిలో పర్యటించి సలహాలు ఇవ్వటం విరమించుకున్నారన్నారు. క్వింటాకు రూ.20 వేలు పైనే ధర ఉంటేనే గిట్టుబాటు అవుతుందన్నారు.

## అథ్లెటిక్ విజేతలకు సర్టిఫికెట్ల ప్రధానం

**జిల్లా ఎస్పీఎస్ సతీష్ కుమార్**



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ప్రతిభ కనబరిచిన గుంటూరు పోలీసులను జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అభినందించారు. అనంతపురంలోని పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో నిర్వహించిన పోటీలలో గుంటూరుకు చెందిన ఏడుగురు పోలీసులు మొత్తం 21మంది పథకాలు సాధించారు. వాటిలో 8 బంగారు పథకాలు సాధించారని ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. పథకాలు సాధించిన పోలీసులకు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం పథకాలు సాధించిన పోలీసులను జిల్లాఎస్పీ సతీష్ కుమార్ అభినందించారు.

## మన్నవ ఆధర్యంలోనరసరావుపేటలో సమావేశం



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నరసరావుపేటలో పార్టీ కార్యాలయంలో జరిగిన టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న నరసరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్, నరసరావుపేట పరిశీలకుడు మన్నవ మోహనకృష్ణ కూటమి నాయకులు, కార్యకర్తలు. ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గారిని టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు అందరూ కలిసి సమన్వయంతో పనిచేసి అఖండ మెజారిటీ తో గెలిపించాలని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్, నరసరావుపేట పరిశీలకుడు మన్నవ మోహనకృష్ణ కోరారు.

# ఉన్నత లక్షణాలతోనే విజయాలు సొంతం

**కాకినాడలోని జేఎన్‌టీయూ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ కే.వి.ఎస్.జీ మురళీ కృష్ణ**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఉన్నత లక్షణాలతోనే విజయం సాధ్యమవుతుందని, విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే ఎటువంటి చెడు లక్షణాలకు బానిసలు అవ్వకూడదని కాకినాడలోని జేఎన్‌టీయూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కే.వి.ఎస్.జీ మురళీ కృష్ణ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ లారా ఇంజనీరింగ్ కళాశాలలో "జాయ్ ఆఫ్ ఇంజనీరింగ్" అనే అంశంపై గురువారం రోజున మొదట సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాకినాడలోని జేఎన్‌టీయూ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ కే.వి.ఎస్.జీ మురళీ కృష్ణ మాట్లాడుతూ ప్రతి మనిషి జీవిత కాలం విద్యార్థిగా ఉండాలని, ఎల్లప్పుడు పుస్తకాలు చదవటము అలవాటు చేసుకోవాలన్నారు. విద్యార్థులందరూ తల్లి తండ్రులకు గౌరవం ఇవ్వాలని, వాళ్లే తమ ప్రాణ స్నేహితులు అవ్వాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి భయము వీడి కష్టపడి చదవాలన్నారు. ప్రతి విద్యార్థి అవసరం అయినప్పుడు తెలివిగా, మర్యాదపూర్వకంగా కాదు మరియు కూడదు అని చెప్ప కలగాలన్నారు. ఈ సందర్భంగా అయన ఉద్యోగాలు సాధించిన నాల్గవ సంవత్సరము చదువుచున్న విద్యార్థులను అభినందించారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య గారు మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మొదటినుంచే లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలన్నారు. ప్రతిరోజూ ఆ లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు




వేయాలన్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు మిగిలిన సెమిస్టరు కూడా కష్టపడి చదివి మంచి మార్కులు సాదించాలన్నారు. ఇప్పటినుంచే ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు సంస్థల అవసరాలకనుగుణంగా ఎన్‌పీటీఈఎల్ మరియు కోర్స్ ఎరాలలో కోర్స్‌లు చేయాలన్నారు. మంచి ప్రాజెక్టులు చేసి తద్వారా మంచి జర్నల్స్‌లో రీసెర్చ్ పేపర్స్ మరియు పేటెంట్స్ పబ్లిష్ చేయాలన్నారు. ఉద్యోగంలో చేరే ముందే కావలసిన నైపుణ్యాలను నేర్చుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి, తల్లి తండ్రులు చేసిన త్యాగాలను గుర్తుంచుకుని వారిని గౌరవించాలన్నారు. అనంతరం వివిధ బహుళ జాతి సంస్థలయినటువంటి టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్.సి.ఎల్, డార్విన్ బాక్స్, క్యాడ్ సిస్, విన్ వైర్, ఎఫ్టానిక్స్, ఎప్సఆర్ మొదలగు సంస్థలలో 341 ఉద్యోగాలు సాధించిన నాల్గవ సంవత్సరం విద్యార్థులకు నియామక పత్రాలను అందజేసారు. లారా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో ఇంజినీరింగ్ 3వ సంవత్సరం నుండి ఇంజినీరింగ్ విద్యతో పాటు క్యాంపస్ ఇంటర్వ్యూలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వటం ద్వారా విద్యార్థులు ప్రతిభ కనబరచుచున్నట్లు మరియు తమ కళాశాలలో చదువుచున్న విద్యార్థులందరికి ఉపాధి అవకాశాలు కల్పించటమే తమ లక్ష్యం అని వెల్లడించారు. అనంతరం ముఖ్య అతిథిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య గారు, కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ కే. ఫణీంద్ర కుమార్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో
సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది,
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో
"నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని
నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో
ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను.
ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి
ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం,
5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను,
8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్,
11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి,
13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

**పి. బాలు ( చిన కొండయ్య )**
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466
ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.

## నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

సూర్య www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు
జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు
సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు,
ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి
ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు.
సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును.
మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | | | |
|---|---|---|---|
| పి. బాలు ( చిన కొండయ్య ) బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987 | షేక్ లాల్ అహ్మద్ పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9676743627 | |
| ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466 | జి.హిరన్మాయి( కన్నల్ ) నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్ | చెట్టిపోగు కాశి దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327 | |
| శేషగిరి రాజు మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201 | వై.ఏసుబాబు గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9866246951 | చెవుల రంగారావు మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635 |
| యం.కృష్ణ మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149 | వి.రవికుమార్ తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200 | డి. చైతన్య వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453 | వి.లూథర్ నరసరావుపేట రిపోర్టర్ సెల్ : 7799382078 |
| జి.ఏలియా ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959 | బి.సాంబశివరావు రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676 | రమేష్ దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు పొన్నూరు రిపోర్టర్ సెల్ : 9948175840 |
| కె.నాగరాజు రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000 | డి.రమేష్ ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్ శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987 | బి.గురవయ్య వినుకొండ క్రైం రిపోర్టర్ సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ రెంటచింతల రిపోర్టర్ సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్ వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723 | పి.మణికంఠ మాచర్లటౌన్ రిపోర్టర్ సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్ మాచర్ల క్రైం రిపోర్టర్ సెల్ : 9989124898 | ఎం.కోటేశ్వరరావు మాచవరం రిపోర్టర్ సెల్: 6303775169 |
| డి.మల్లికార్జునరావు యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441 | రమేష్ క్రోసూరు రిపోర్టర్ సెల్ : 9493148828 | ఎస్.విజయభాస్కర్ గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538 | షేక్ నాగూర్ నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300 |
| పి.ఆనంద్ వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239 | నాగరాజు మంగళగిరి టౌన్ రిపోర్టర్ సెల్ : 9032258913 | రమేష్ నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600 | "నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు. |